కౌంటింగ్‌కు పటిష్ట భద్రత కల్పించాలి

- పోస్టల్ బ్యాలెట్, ఈవీఎం ఓట్లు ఒకేసారి లెక్కించాలి
- మీడియా సెంటర్లు ఏర్పాటు చేయాలి
- రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్
- వీసీలో పాల్గొన్న పాలమూరు కలెక్టర్ రవినాయక్

వీడియోకా న్ఫరెన్స్‌లో పాల్గొన్నకలె క్టర్‌ర వినాయక్,అధి కారులు

మహబూబ్‌నగర్ అర్బన్, మే 28 : పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో పటిష్టమైన భద్రత కల్పించి, ఈసీఐ నిబంధనలు పాటించాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్ అన్నారు. మంగళవారం హైదరాబాద్‌లోని తన కార్యాలయం నుంచి కౌంటింగ్‌పై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. ఈ సందర్భంగా మహబూబ్‌నగర్ సమీకృత కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో కలెక్టర్ రవినాయక్, ఎస్పీ హర్షవర్ధన్, అదనపు కలెక్టర్లు శివేంద్రప్రతాప్, మోహన్‌రావు, నారాయణపేట అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్ వీసీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వికాస్ రాజ్ మాట్లాడుతూ జిల్లాలో కౌంటింగ్‌కు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలన్నారు. జూన్ 4న ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రారంభమవుతుందన్నారు. పోస్టల్ బ్యాలెట్, ఈవీఎం ఓట్లు ఒకేసారి ప్రారంభించాలని సూచించారు. ఫలితాల కోసం మీడియా సెంటర్లను ఏర్పాటు చేసి, రౌండ్ల వారీగా ఎప్పటికప్పుడు ఫలితాలను ప్రకటించాలన్నారు. తప్పులు దొర్లితే ఇబ్బందులు పడాల్సి వస్తుందని హెచ్చరించారు. కౌంటింగ్ హాళ్ల వద్ద మూడంచెల పోలీస్ భద్రతా ఏర్పాట్లు చేసి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా చూసుకోవాలన్నారు. కౌంటింగ్ కేంద్రలో సీసీ కెమెరాలు, ఎల్‌ఈడీ స్కీన్లు ఏర్పాటు చేయాలని సూచించారు. నిబంధనలను అనుసరించి వీవీ ప్యాట్‌లోని ఓటర్ స్లిప్పులను తప్పనిసరిగా లెక్కించాలన్నారు. ఎలక్షన్ కమిషన్ ఆదేశాలను పాటిస్తూ కౌంటింగ్ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. కౌంటింగ్ పూర్తయిన తర్వాత ఈవీఎంలను ఒకే దగ్గర భద్రపర్చాలని సూచించారు. వీసీలో ఏఎస్పీ రాములు, ఏఆర్‌వోలు పాల్గొన్నారు.

డీలర్లు లైసెన్స్ పొంది ఉండాలి

- జిల్లా వ్యవసాయాధికారి వెంకటేశ్

సమావేశంలో మాట్లాడుతున్న డీఏఈవో వెంకటేశ్

పాలమూరు, మే 28 : డీలర్లందరూ లైసెన్స్ పొంది ఉండాలని జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్ అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని బండమీదిపల్లిలోని మంగళవారం వ్యవసాయ అధికారి కార్యాలయంలో జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్ ఆధ్వర్యంలో మండల విత్తన, ఎరువుల, పెస్టిసైడ్ డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీలర్లు అందరూ తప్పనిసరిగా లైసెన్స్ పొంది ఉండాలని, ఒకవేళ గడువు ముగిస్తే విధిగా రెన్యువల్ చేసుకోవాలని సూ చించారు. అదేవిధంగా స్టాక్, ధరల పట్టికలను డిస్‌ప్లేలో ఉంచాలని తెలిపారు. రోజులవారీగా ఎరువులు, విత్తనాల క్రయ విక్రయాల వివరాలను ఎప్పటికప్పుడు రిజిస్టర్ లో నమోదు చేయాలని సూచించారు. వా నకాలంలో విత్తన డీలర్లు తప్పనిసరిగా 12 కాలమ్స్ రికార్డులను మెయింటేన్ చేయాలని తెలిపారు. ఎరువులు, విత్తనాలు తీసుకొనే రైతులకు విధిగా రసీదును ఇవ్వాలన్నారు. నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో అర్బన్ వ్యవసాయాధికారి శ్యామ్‌యాదవ్, హన్వడ ఏవో కిరణ్‌కుమార్, గండీడ్, మహమ్మబాద్ ఏవో ఫనీష, డీలర్లు పాల్గొన్నారు.

వైద్య సేవలను యాప్‌లో పొందుపరచాలి

శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న డాక్టర్ శైలజ

నారాయణపేట టౌన్, మే 28 : దవాఖానల్లో రోగులకు అందించే సేవలను హెచ్‌ఎంఐఎస్ పోర్టల్‌లో పొందుపర్చాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో శైలజ సూచించారు. మంగళవారం పట్టణంలోని డీఎంహెచ్‌వో కార్యాలయంలో జిల్లాలోని ప్రైవేట్ దవాఖానల డైరెక్టర్లకు హెచ్‌ఎంఐఎస్(హెల్త్ మేనేజ్‌మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టం) పోర్టల్ ఓరియెంటేషన్‌పై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రైవేట్ దవాఖానల్లో నిర్వహించే కాన్పులు, సిజేరియన్‌లు, టీకాలు, కుటుంబ నియంత్రణ ఆపరేషన్‌లు, ఇన్, ఔట్ పేషంట్‌లకు అందించే అన్ని రకాల సేవలను పొందుపర్చాలన్నారు. ప్రతి నెల 1 నుంచి 30వ తేదీ వరకు అందించిన సేవలను పొందుపరిచి ఆన్‌లైన్‌లో పంపించాలన్నారు. అగ్నిమాపకశాఖ అధికారి మల్లికార్జున్ మాట్లాడుతూ దవాఖానల్లో అగ్ని ప్రమాదాలు జరుగకుండా, ప్రమాదం సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో ఎస్‌యూవో అశోక్‌కుమార్, డీడీఎం స్నేహలత తదితరులు పాల్గొన్నారు.

అపరిచితులతో అప్రమత్తంగా ఉండాలి

మాట్లాడుతున్న ఏఎస్సై శ్రీదేవి

నారాయణపేట, మే 28 : మహిళలు అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలని ఏఎస్సై శ్రీదేవి అన్నారు. మంగళవారం పట్టణంలోని కొత్త బస్టాండ్ వద్ద షీ టీం బృందం ప్రయాణికులు, మహిళలకు షీ టీం సేవలు, సైబర్ నేరాలు, మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు వంటి సామాజిక అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏఎస్సై మాట్లాడుతూ మహిళలు బస్సుల్లో ప్రయాణించేటప్పుడు జాగ్రత్తలు పాటించాలన్నారు. రద్దీ ఎక్కువగా ఉండడం వల్ల దొంగతనాలు జరుగుతున్నాయన్నాయని, విలువైన బంగారు వస్తువులు, బ్యాగులు, పర్సులు జాగ్రత్తగా ఉంచుకోవాలన్నారు. కొత్తగా పరిచయమైన వారు తినుబండారాలు ఇస్తే తీసుకోరాదన్నారు. ఎవరైనా మహిళలను వేధిస్తే షీ టీం 8712 670398 నంబర్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో కానిస్టేబుల్ బాలరాజు, ప్రయాణికులు పాల్గొన్నారు.

స్టేడియంలో మరిన్ని వసతులకు కృషి

- జిల్లా క్రీడల అధికారి శ్రీనివాస్

జడ్చర్ల మినీ స్టేడియాన్ని పరిశీలిస్తున్న జిల్లా క్రీడల అధికారి శ్రీనివాస్

జడ్చర్లటౌన్, మే 28 : జడ్చర్లలోని మినీ స్టేడియంలో మరిన్ని వసతులు మెరుగుపర్చేందుకు కృషి చేస్తానని జిల్లా క్రీడల అధికారి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం ఆయన జడ్చర్లలోని మినీ స్టేడియాన్ని సందర్శించి క్రీడాకారులతో కలిసి మైదానంలో నిర్వహిస్తున్న అథ్లెటిక్స్, క్రికెట్ సమ్మర్ క్యాంపులను పరిశీలించారు. సమ్మర్‌క్యాంపుల కోచ్‌లు, వాకర్స్‌తో మాట్లాడి స్టేడియంలో కావల్సిన అవసరాలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో కోచ్ సునీల్, క్రీడాసంఘాల నాయకులు రాంరెడ్డి, మొయిన్, శ్రీనివాస్, అబ్దుల్లా, అన్సారీ, రాములు, రవి పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

CHANGE OF NAME
★ I, BRUNGI RATNAMALA, R/o: H.No. 22-40, Hanuman nagar, Kalwakurthy (M), Nagarkurnool (D), Hereby changed my name as MAMILLAPALLY RATNAMALA vide affidavite date: 25-05-2024.
NT-MBNR

WANTED
★ అర్జెంట్‌గా హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ & ITI మెకానిక్స్ కావలెను. మంచి జీతం, వసతి సౌకర్యం కలదు. సంప్ర: 9392663777, 9246663777, 9290003999.
NT-339514-All

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/- Only (B/W)
Additional Line 50/- Only
For Advertisement Enquiry Please Contact...
9182777641
9182777654
9182777794

జూన్ 7 వరకు ప్రజావాణి రద్దు

- పేట కలెక్టర్ శ్రీహర్ష

నారాయణపేట, మే 28 : జూన్ 2న ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు, 4న పార్లమెంట్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ఉన్నందున అధికారులు, సిబ్బంది మహబూబ్‌నగర్‌లో స్ట్రాంగ్ రూం వద్ద ఉన్నారని.. ఈ కారణంగా జూన్ 7 వరకు ప్రజావాణిని రద్దు చేసినట్లు కలెక్టర్ శ్రీహర్ష మంగళవారం ప్రకటనలో తెలిపారు. జిల్లా ప్రజలు తమ సమస్యలపై కలెక్టర్ కార్యాలయానికి రావొద్దని ఆయన కోరారు. ఎన్నికల లెక్కింపు ముగిశాక కలెక్టరేట్‌లో ప్రజావాణి యథావిధిగా కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు.

ప్రశాంతంగా సప్లిమెంటరీ పరీక్షలు

నారాయణపేట రూరల్, మే 28 : ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు మంగళవారం ప్రశాంతంగా కొనసాగాయి. ఫస్టియర్ గణితం, బోటనీ, పొలిటికల్‌సైన్స్ పరీక్షలకు సెట్ ఏ ప్రశ్నపత్రం ఎంపిక చేశారు. జనరల్‌లో 1,696 మందికి గానూ 1,643 మంది.. ఒకేషనల్ ఫస్టియర్‌లో 60 మందికి 58 మంది హాజరయ్యారు. సెకండియర్ గణితం, బోటనీ, పొలిటికల్‌సైన్స్ పరీక్షలకు సెట్ బీ ప్రశ్నపత్రం ఎంపిక చేశారు. జనరల్‌లో 715 మందికి 685 మంది.. ఒకేషనల్‌లో 19 మందికి 16మంది విద్యార్థులు హాజరైనట్లు కన్వీనర్ సుదర్శన్ రావు తెలిపారు. డీఈసీ బృందం నారాయణపేట, మక్తల్, కోస్గి, ఫ్లయింగ్‌స్క్వాడ్ బృందం మద్దూర్, ధన్వాడ, సిట్టింగ్ స్క్వాడ్ బృందం నారాయణపేట, మద్దూర్ పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు.

ఆటో యూనియన్ కమిటీ ఎన్నిక

జడ్చర్లటౌన్, మే 28 : ఆటో యూనియన్ జడ్చర్ల మండల, పట్టణ నూతన అధ్యక్షులుగా డి. శ్రీనివాసులు, షేక్‌హాజీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆటో యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం జడ్చర్లలో నిర్వహించిన ఆటో యూనియన్ సమావేశంలో నూతన అధ్యక్షులను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సీఐ ఆదిరెడ్డి పాల్గొని ఆటో డ్రైవర్లనుద్దేశించి మాట్లాడారు. నిబంధనల ప్రకారం ఆటోలను నడుపుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు చంద్రమోహన్, వెంకటయ్య, రాములు, ఆటోడ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ పునరుద్ధరణ పనులు ప్రారంభం

స్తంభాలను ఏర్పాటు చేస్తున్న సిబ్బంది

రాజాపూర్, మే 28 : మండలంలో ఇటీవల వీచిన గాలి వాన బీభత్సవానికి తిర్మలాపూర్, దొండ్లపల్లి, చొక్కంపేట, రాఘవాపూర్, బదీలి తండా గ్రామాల్లో 30 స్తంభాలు విరిగాయి. దీంతో గ్రామాల్లోని గృహ విద్యుత్ వైర్లు తెగిపోయాయి. మంగళవారం ట్రాన్స్‌కో విద్యుత్ ఏడీఈ తౌర్యానాయక్ ఆధ్వర్యంలో ఇటీవల విద్యుత్ పునరుద్ధరణ పనులు చేపట్టారు. విరిపోయిన స్తంభాల స్థానంలో 30 కొత్త స్తంభాలను ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఏఈ సుజాత, లైన్‌మైన్లు శ్రీనివాస్, సోమేశ్ పాల్గొన్నారు.

గడ్డంపల్లిలో కబడ్డీ పోటీలు

మక్తల్ టౌన్, మే 28 : మండలంలోని గడ్డంపల్లిలో సారమ్మ జాతర సందర్భంగా మాజీ జెడ్పీటీసీ లక్ష్మీరెడ్డి, మాజీ ఎంపీపీ గడ్డంపల్లి హనుమంతుడు కబడ్డీ పోటీలను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఏడాది మాదిరిగానే జాతర సందర్భంగా గ్రామంలో మక్తల్ బీకేర్ ఫౌండేషన్ అధినేత బాలకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కబడ్డీ పోటీలను ప్రారంభించామన్నారు. విజేతలకు బాలకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నగదు బహుమతులు అందజేస్తామని చెప్పారు. కార్యక్రమంలో మక్తల్ మాజీ ఎంపీపీ చంద్రకాంత్ గౌడ్ తో పాటు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

మహ్మదాబాద్, మే 28 : అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం వాహనాన్ని పట్టుకొని కేసు లు నమోదు చేయించినట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ ఆదిత్య తెలిపారు. మంగళవారం అన్నారెడ్డిపల్లి గేట్ సమీపంలో మహరాష్ట్రకు చెందిన బొలెరోలో 6 క్వింటాళ్ల రేషన్ బియ్యం తీసుకెళ్తుండగా మహ్మదాబాద్ పోలీసులు వెళ్లి పట్టుకుని పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులకు సమాచారం ఇవ్వడంతో అధికారులు వ చ్చి రేషన్ బియ్యాన్ని పరిశీలించి వాహనం డ్రైవర్ సునీల్‌పై కేసు నమోదు చేసినట్లు పోలీసులు, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు తెలిపారు. పట్టుకున్న రేషన్ బియ్యాన్ని జిల్లా కేంద్రంలో గోదాంకు తరలించినట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు తెలిపారు.

బహుముఖ ప్రజ్ఞాశాలి సురవరం ప్రతాపరెడ్డి

సురవరం ప్రతాపరెడ్డి గ్రంథావిష్కరణ చేస్తున్న చిన్నారెడ్డి

పాలమూరు, మే 28 : జిల్లా కేంద్రంలోని లిటిల్‌స్కాలర్ పాఠశాలలోని కాళోజీ హాల్‌లో మంగళవారం పాలమూరు సాహితి ఆధ్వర్యంలో తెలంగాణ వైతాళికుడు సురవరం ప్రతాపరెడ్డి జయంతి సందర్భంగా ఆయన గ్రంథావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ చిన్నారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలమూరు జిల్లాలో పరిశోధన రంగంలో విశేష కృషి చేసిన సురవరం తెలుగు సాహిత్యంలో అగ్రగణ్యుడని కొనియాడారు. అనంతరం గౌరవ అతిథిగా విచ్చేసిన జెడ్పీ చైర్మన్ స్వర్ణాసుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ సురవరం సాహిత్యాన్ని అందరూ చదవాలని సూచించారు. అలాగే విశిష్ట అతిథులు డిప్యూటీ కలెక్టర్ డాక్టర్ ఏనుగు నర్సింహారెడ్డి ప్రసంగించారు. అనంతరం పుస్తకావిష్కరణ చేశారు. కార్యక్రమంలో పాలమూరు సాహితీ అధ్యక్షుడు శ్రీకాంత్, కవులు శివకుమార్, వెంకటేశ్వర్‌రెడ్డి, మిథున్‌రెడ్డి, లక్ష్మణ్‌గౌడ్ పాల్గొన్నారు.

ప్రతి నెలా వేతనం చెల్లించాలి

పాలమూరు, మే 28 : మ్యానిఫెస్టోలో తెలిపిన మేరకు పార్ట్ టైం అధ్యాపకులకు నెలకు రూ.50వేల వేతనం ఇవ్వాలని ప్రణాళికా సంఘం అధ్యక్షుడు చిన్నారెడ్డికి ఆ సంఘం ప్రధాన కార్యదర్శి రవీందర్‌గౌడ్ మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని 680మంది పార్ట్‌టైం అధ్యాపకులకు సంబంధించిన సమస్యలను ప్రభుత్వ సలహాదారు నిరంజన్‌రెడ్డిని కలిసి వివరించారు. చిన్నారెడ్డి మాట్లాడుతూ సీఎం దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తామని చెప్పారు. కార్యక్రమంలో పీయూ పార్ట్‌టైం అధ్యాపకులు పాల్గొన్నారు.

దుస్తుల తయారీ త్వరగా పూర్తి చేయాలి

- డీఆర్డీఏ పీడీ నర్సింహులు

కుట్టు మిషన్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న నర్సింహులు

నవాబ్‌పేట, మే 28 : తెలంగాణ ప్రభుత్వం విద్యార్థులకు అందించనున్న ఏకరూప దుస్తుల తయారీ సత్వరమే పూర్తి చేయాలని డీఆర్డీవో నర్సింహులు సూచించారు. మండల కేంద్రంలోని మండల మహిళా సమాఖ్య భవనంలో విద్యార్థుల ఏకరూప దుస్తుల కుట్టు పనులను ఆయన పరిశీలించారు. మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో సుమారు 4,900 మంది విద్యార్థులు ఉన్నారని వారందరికీ ఏకరూప దుస్తుల కుట్టు పనులను మండలంలో వివిధ గ్రామాల టైలర్ల వద్ద కుట్టిస్తున్నామని తెలిపారు. జూన్ 1వ తేదీ నాటికి పనులు పూర్తి కావాలని కోరారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షురాలు బాలమణి, ఏపీఎం జీవరత్నం, ఈజీఎస్ ఏ పీవో జ్యోతి, ఈసీ రెడ్యా నాయక్, టీఏలు విక్రం, హనుమాన్‌సింగ్, జైపాల్ రెడ్డి, సీసీలు కాంచన, రమాదేవి, బాలారాజ్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

పకడ్బందీగా ఓట్ల లెక్కింపు

- ఆర్డీవో మధుసూదన్

నారాయణపేట టౌన్, మే 28 : ఓట్ల లెక్కింపు ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని ఆర్డీవో మధుసూదన్ అన్నారు. పట్టణంలోని కలెక్టరేట్‌లో మంగళవారం కౌంటింగ్ సూపర్‌వైజర్లు, అసిస్టెంట్లు, మైక్రో అబ్జర్వర్లకు ఓటింగ్ ప్రక్రియపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ఓట్ల లెక్కింపు చేపట్టాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ల కౌంటింగ్‌తో లెక్కింపు ప్రారంభమవుతుందన్నారు. అంతకు ముందే పోలింగ్ ఏజెంట్లతో సంతకాలు చేయించుకోవాలన్నారు. జిల్లా వ్యవసాయశాఖ అధికారి జాన్‌సుధాకర్ సెక్షన్ 64, 65, 66, 67 గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.

నిందితులను తక్షణమే అరెస్టు చేయాలి

మహబూబ్‌నగర్ మెట్టుగడ్డ, మే 28 : శ్రీకాంత్ యాదవ్ హత్య కేసులో మిగిలిన ఇద్దరు నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తూ బాధిత కుటుంబసభ్యులు, ప్రజా సంఘాల నాయకులు మంగళవారం ధర్నా చేశారు. ప్రజా, కుల సంఘాల నాయకులు, బాధిత కుటుంబ సభ్యులతో వెళ్లి మహబూబ్‌నగర్ రూరల్ సీఐ గాంధీనాయక్‌ను కలిశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ మిగిలిన ఇద్దరి కోసం స్పెషల్ టీంను ఏర్పాటు చేశామని.. త్వరలో వారిని పట్టుకొని రిమాండ్‌కు పంపుతామన్నారు. నిందితులను అరెస్టు చేసి అందరికీ శిక్షపడేలా పోలీసులు సహకరించాలని ప్రజాసంఘాల నాయకులు కోరారు. కార్యక్రమంలో ప్రజా, కుల సంఘాల నాయకులు, బాధిత కుటుంబసభ్యులున్నారు.

జడ్చర్లలో విషాదఛాయలు

జడ్చర్ల టౌన్, మే 28 : ఇద్దరు చిన్నారులు మహ్మద్ హుస్సేన్, మహ్మద్ పుర్ఖాన్ బిజినేపల్లి వద్ద నీటికుంటలో పడి మృతిచెందిన ఘటనతో జడ్చర్లలో విషాదఛాయలు అలుముకున్నాయి. పట్టణంలోని తాలూకా క్లబ్ ప్రాంతంలో నివాసముంటున్న బీఆర్‌ఎస్ కార్యకర్త మతిన్ కుమారుడు పుర్ఖాన్‌తో పాటు మతిన్ సోదరుడైన అజ్మత్ కుమారుడు మహ్మద్‌హుస్సేన్ మృతి చెందడంతో వారి కుటుంబాల్లో విషాదం నెలకొన్నది. విషయం తెలుసుకున్న జెడ్పీ వైస్‌చైర్మన్ యాదయ్య, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రఘుపతిరెడ్డి, మాజీ సర్పంచి రేణుక, కౌన్సిలర్ రఘురాంగౌడ్, ముడా మాజీ డైరెక్టర్లు శ్రీకాంత్, ఇంతియాజ్, బీఆర్‌ఎస్ నాయకులు రహమాన్, శంకర్‌నాయక్, శ్రీను, ఇబ్రహీం, బాలరాజు తోపాటు కౌన్సిలర్లు, వివిధ పార్టీల నాయకులు మతిన్ కుటుంబాన్ని పరామర్శించారు.

ధాన్యం లారీ బోల్తా

నవాబ్‌పేట, మే 28 : మండలంలోని కొత్తపల్లి నుంచి నవాబ్‌పేట వైపు వెళ్తున్న ధాన్యం లారీ బోల్తా పడింది. స్థానికుల సమాచారం మేరకు.. కొత్తపల్లిలోని ఐకేపీ కేంద్రంలో కొనుగోలు చేసిన ధాన్యాన్ని మంగళవారం లారీలో లోడ్ చేసి నవాబ్‌పేట వైపు తీసుకెళ్తున్నారు. ఈక్రమంలో రోడ్డు సక్రమంగా లేకపోవడంతో అదుపు తప్పి బోల్తా పడింది. దీంతో లారీలోని బస్తాలు పగిలిపోయి ధాన్యం కిందపడి పాడవగా డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి.

విత్తనాలు, ఎరువులు సకాలంలో అందించాలి

నారాయణపేట, మే 28 : వానకాలం సాగుకు సంబంధించిన విత్తనాలు, ఎరువులను రైతులకు 50శాతం సబ్సిడీతో సకాలంలో అందించాలని అఖిలభారత ప్రగతిశీల రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు భగవంతు, ప్రధాన కార్యదర్శి యాదగిరి డిమాండ్ చేశారు. మంగళవారం ఏఐపీకేఎస్ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో పత్తి విత్తనాల కోసం వ్యాపారుల వద్ద గుమిగూడిన.. జగిత్యాల జిల్లా మెట్‌పల్లిలో విత్తనాల కోసం లైన్‌లో నిలబడినా విత్తనాలు అందడం లేదని ఆందోళన చేస్తున్న రైతులపై పోలీసులు లాఠీచార్జీ చేయడం హేయమైన చర్య అని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. పేట జిల్లాలో రైతులకు సరిపడా జీలుగ విత్తనాలు అందడం లేదని, డిమాండ్‌కు సరిపడా విత్తనాలను అందించాలన్నారు. రైతు రుణమాఫీని కుటుంబం యూనిట్‌గా కాకుండా రైతు యూనిట్‌గా మాఫీ చేసి వెంటనే కొత్త రుణాలు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఏఐపీకేఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, చెన్నారెడ్డి, కృష్ణ సహాయ కార్యదర్శి బాలకృష్ణ, నారాయణ, తాయప్ప, రాజు, సుభాష్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధిలో ప్రతి ఒక్కరికీ పని కల్పించాలి'

దేవరకద్ర, మే 28 : మండలంలోని ప్రతి గ్రామంలో జాబ్‌కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ ఉపాధి హామీ పథకంలో పనులు కల్పించాలని ఎంపీడీవో శ్రీనివాసులు సూచించారు. మంగళవారం మండలంలోని కోయిల్‌సాగర్ ఎడమ కాల్వలో ఉన్న పిచ్చి మొక్కలను ఉపాధి కూలీలు తొలగిస్తున్న పనులను ఎంపీడీవో పరిశీలించారు. వర్షకాలం సందర్భంగా రోడ్ల సమీపంలో హరితహారంలో భాగంగా మొక్కలు నాటేందుకు కూలీలచే గుంతలు తీయిస్తున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో 2,550 మంది కూలీలు పనిచేస్తున్నారని పేర్కొన్నారు. వచ్చే నెలలో ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల వద్ద, ప్రభుత్వ కార్యాలయాలు, రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటేందుకు ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు సిద్ధంగా ఉన్నట్లు ఎంపీడీవో తెలిపారు.

ఘనంగా వీరసావర్కర్ జయంతి

వీరసావర్కర్‌జీ వితవిశే షాలనువివ రిస్తున్న నాగూరావు నామాజీ

నారాయణపేట టౌన్, మే 28 : పట్టణంలో వీరసావర్కర్ జయంతిని వీహెచ్‌పీ, బజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాతబస్టాం డ్ వద్ద ఉన్న వీరసావర్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆర్‌ఎస్‌ఎస్ జిల్లా కార్యవాహకు డు మ్యాడం ప్రభాకర్, బీజేపీ రాష్ట్ర నాయకుడు నాగురావు నామాజీ వీరసావర్కర్ జీవిత విశేషాలు, పోరాటాలను వివరించారు. కార్యక్రమంలో వీహెచ్‌పీ గౌరవ అధ్యక్షుడు రఘునాథ్, కార్యదర్శి ప్రవీణ్, నాయకులు వెంకటయ్య, రఘువీర్‌యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

ఫోర్‌మెన్ కమిటీ ఆధ్వర్యంలో పెద్దచెరువు సర్వే

బాలానగర్, మే 28 : మండల కేంద్రంలోని పెద్దచెరువు అలుగు పనులను మంగళవారం ఫోర్‌మెన్ కమిటీ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. పెద్దచెరువు అలుగు సమీపంలోని సర్వేనెంబర్ 118లోని దాదాపు 2 ఎకరాల స్థలం ఆక్రమణకు గురైందనే ఆరోపణల నేపథ్యంలో కొంతకాలంగా ఈ స్థలం విషయం వివాదాస్పదంగా మారింది. ఈ నేపథ్యంలో ఆర్డీవో నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో సర్వే ఏడీ, ఇరిగేషన్‌శాఖ ఈఈ, మైనింగ్ అండ్ జ్యూవాలజీ అధికారులు పెద్దచెరువు అలుగు నాలా వద్ద సర్వే నిర్వహించారు. పంచుల వాఙ్మూలాలు, సర్వే నివేదికలను కలెక్టర్‌కు అందజేయనున్నట్లు సర్వే అధికారులు వెల్లడించారు. కార్యక్రమంలో తాసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, ఏఆర్‌ఐ వెంకట్‌రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆటో కార్మికులకు పింఛన్ ఇవ్వాలి

ధన్వాడ, మే 28 : మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించడం వల్ల ఆటో కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని.. వారికి నెలకు రూ.5వేల చొప్పున పింఛన్ ఇవ్వాలని నారాయణపేట జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు, ఎంపీటీసీ ఉమేశ్‌కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మండలకేంద్రంలో విలేకరులతో సమావేశమై మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయం వల్ల ఆటో కార్మికులు ఆత్మహత్యలు చేసుకునే దుస్థితి నెలకొన్నదన్నారు. మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించిన ప్రభుత్వం ఆర్టీసీ బస్సులను పెంచకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రభుత్వం ఆటో కార్మికుల విషయంపై దృష్టి సారించి ప్రతి నెలా పింఛన్ ఇవ్వాలని కోరారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

దేవరకద్ర, మే 28 : రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందిన ఘటన మండల కేంద్రంలోని రాయిచూర్ రహదారిపై మంగళవారం చోటు చేసుకున్నది. ఎస్సై నాగన్న కథనం మేరకు హర్యాన రాష్ట్రానికి చెందిన సికిందర్(31) జీవనోపాధి కోసం దేవరకద్రలోని శాలి మాధురి ఉన్ని ఉత్పత్తి కేంద్రంలో పనిచేస్తున్నాడు. సికిందర్ మంగళవారం మధ్యాహ్నం దేవరకద్ర పట్టణంలో పని ముగించుకొని తిరిగి స్కూటీపై ఉన్ని ఉత్పత్తి కేంద్రం వద్దకు వెళ్తుండగా దేవరకద్ర నుంచి మరికల్ వైపునకు వెళ్తున్న బొలెరో స్కూటీని ఢీ కొన్నది. దీంతో సికిందర్ కిందపడి అక్కడికక్కడే మృతి చెందాడు. ఉన్ని ఉత్పత్తి నిర్వాహకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

రెండు కార్లు ఢీకొని పలువురికి గాయాలు

మహ్మదాబాద్, మే 28 : రెండు కార్లు ఢీకొని పంచాయతీ కార్యదర్శులకు గాయాలైన ఘటన గండీడ్ సమీపంలో మంగళవారం చోటు చేసుకున్నది. ఎస్సై శేఖర్‌రెడ్డి కథనం మేరకు మహ్మదాబాద్ మండలానికి చెందిన ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు విధి నిర్వహణలో భాగంగా గండీడ్ ఎంపీడీవో కార్యాలయానికి వెళ్తుండగా ముందు నుంచి వేగంగా వచ్చిన కారు డ్రైవర్ అజాగ్రత్త వల్ల పంచాయతీ కార్యదర్శులు వెళ్తున్న కారును ఢీ కొట్టింది. దీంతో అందులో ప్రయాణిస్తున్న మహ్మదాబాద్ మండల వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు రాఘవేందర్ రెడ్డి, శ్రీకాంత్, హాజీ, అంజిలకు గాయాలయ్యాయి. మహ్మదాబాద్ పంచాయతీ కార్యదర్శి రాఘవేందర్ రెడ్డి ఫిర్యాదు మేరకు కారు డ్రైవర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఘనంగా ఈదమ్మ బోనాలు

మిడ్జిల్‌లో బోనాలతో ఊరేగింపుగా వెళ్తున్న గ్రామస్తులు

మిడ్జిల్, మే 28 : మండల కేంద్రంలో ఈదమ్మ ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. బొడ్రాయి ఉత్సవాల్లో భాగంగా గ్రామంలో మహిళలు బోనం కుండలకు పసుపు, కుంకుమ, వేపాకులతో అలంకరించి ఊరేగింపుగా అమ్మవారి ఆలయానికి చేరుకొని నైవేద్యం సమర్పించి మొక్కులను చెల్లించుకున్నారు. ఊరేగింపులో పోతురాజుల విన్యాసాలు పలువురిని అలరించాయి. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ శంకర్, ఎంపీపీ సుదర్శన్, ఎంపీటీసీ గౌస్, పీఏసీసీఎస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, వైస్‌చైర్మన్ అల్వాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ రాధిక, బీఆర్‌ఎస్ నాయకులు సుధాబాల్‌రెడ్డి, బాల్‌రెడ్డి, జంగిరెడ్డి, వెంకట్‌రెడ్డి, వెంకటయ్య, సపంత్‌కుమార్, వెంకటేశ్వర్లు, శేఖర్, జగన్‌గౌడ్, అంజి పాల్గొన్నారు.

కౌకుంట్ల మండలంలో..

దేవరకద్ర రూరల్(కౌకుంట్ల), మే 28 : కౌకుంట్ల మండల కేంద్రంలో గ్రామ దేవతల, బొడ్రాయి వార్షిక పూజల సందర్భంగా పెద్దమ్మ బోనాల వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు బోనాల తో గ్రామంలో ఊరేగింపుగా ఆలయానికి చేరుకొని అమ్మవారికి నైవేద్యం సమర్పించి తమ మొక్కులను చెల్లించుకున్నారు.